**అడల్ట్స్ ఓన్లీ!**



# బృందావనం

**-వారణాసి ప్రసాదరావు**

''ఈరోజు నైట్ డ్యూటీ ఉందా?''

''ఉందండీ!''

''ఛట్... నాకెప్పుడు కాస్త లీజర్ దొరుకుతుందో సరిగ్గా అప్పుడే నీకూ కొంప మునిగేది'' విసుక్కున్నాడు మోహన్.

''బాగుంది. మీకెప్పుడు లీజర్ దొరుకుతుందో అప్పుడే నాకూ దొరకాలని రూలు ఉందా?''

''అవున్లే అలా అఘోరించాయి మన ఉద్యోగాలు. నీకేమో రోగులు, రోగాలు, ఆస్పత్రీ... నాకేమో రౌడీలు, క్రిమినల్స్, స్టేషనూ...'' గట్టిగా అని తర్వాత స్వరం తగ్గించి అనుకున్నాడు 'బొత్తిగా జీవితంలో ఓ హేపీ మూడ్ అంటూ లేకుండా పోయింది.

స్వరం తగ్గించి అతనేమన్నాడో సరోజకు వినబడక పోలేదు. విని చిన్నగా నవ్వుకుంది.

''ఇంతకూ ఎల్లుండయినా దేవిగారికి కుదుర్తుందా?''

''ఎందుకూ?''

''మన శోభనానికి...'' ఒళ్లు మండి గట్టిగా అని ఆ వెంటనే నాలిక్కర్చుకున్నాడు.

''నా మందులయిపోయాయిరా'' అంటూ తమ గదిలోకి వచ్చిన ముసలి తండ్రిని చూసి.

''దేనికో చెప్పారుకాదు'' కిచెన్‌లోంచే ప్రశ్నించింది సరోజ ఏదీ వినబడనట్లుగా.

''శేఖర్ వాళ్ల వెడ్డింగ్ డే'' మామూలుగా చెప్పాడు.

''ఏం... మనం వెళ్లి వాళ్లను గదిలోకి పంపించాలా?'' రిపార్టీగా అనాలనుకున్న సరోజ అనలేకపోయింది. ''పులుపూ ఉల్లి వేసేవు శుక్రవారం...'' అంటూ కిచెన్‌లోకొచ్చిన అత్తగార్ని చూసి.

''అలాగా...'' మామూలుగా అంది.

టిఫిన్ తిని యూనిఫాం వేసుకుని బయటకుపోయాడు మోహన్.

సరోజ తను చేయాల్సిన పన్లు గుర్తుకు తెచ్చుకుంది.

మామగారికి వార్మ్‌వాటర్, ఆయిల్‌బాత్, అత్తగారికి ప్రత్యేక భోజనం, మరిదికి క్యారియర్, ఆడపడుచుకు బాలింత సేవలు... తన బట్టల వాషింగ్, రెండో తారీకు కనుక షాపింగ్...ఇంకా ఆపై తలచుకోవడానికి భయమేసి మానేసింది సరోజ.

★★★


''మిమ్మల్ని చూస్తే అసూయ కలుగుతోందిరా'' వివాహ వార్షికోత్సవ విందులో పిలవబడ్డ అతిధులందరూ వచ్చి ఆరగించి వెళ్లిపోగా మిగిలిన మోహన్ భుక్తాయాసం పక్కన పెట్టి అన్నాడు.

''ఎందుకనీ?'' ప్రశ్నించాడు కృష్ణశేఖర్.


''ఇప్పటికీ మీరు చిలకా గోరింకల్లాగా... నిజం చెప్పాలంటే రతీ మన్మధుల్లా ఎవర్‌గ్రీన్ మారీడ్ లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారుగా. మీ అంత అదృష్టవంతులు ఎవరూ ఉండరోయ్'' నవ్వుతూ అన్నాడు మోహన్.

''ఇంతకీ ఏమిటయ్యా నీకొచ్చిన బాధ?'' పేషెంట్‌ను డాక్టర్ అడిగినట్లు అడిగాడు కృష్ణ.

''ఏముందీ... ఇంట్లో ముసలి పేరెంట్స్, నలుగురు సిస్టర్స్, ఎప్పుడూ ఎవరో ఒకరు ఏదో వంకన ఇంట్లోనే మకాం. ఇంకా ఓ డిపెండెంట్ బ్రదరు. వీరుగాక అమ్మకు



సరిజోడిలా వుంటూ సతాయించే అత్తగారు.. హూ! వీళ్లందరి మధ్య యంత్రంలోని మరల్లా మేమిద్దరం. ఆవిడకు పగలు పనయితే నాకు నైట్ డ్యూటీ ఏదో ఒకటి. నాకు రాత్రి తీరికుందంటే ఆవిడకు నైట్ డ్యూటీ. బ్రతుకంతా యాంత్రికమయిపోయిందోయ్. ఓ ముద్దూ ముచ్చటగానీ, ఓ స్పందన, అనుభూతిగానీ ఏమీ లేవోయ్. ఇంకో సంగతి చెప్పనా...నీవయితే మీ మ్యారేజ్‌డే అని గుర్తుంచుకుని సెలబ్రేట్ చేసుకుంటూ మమ్మల్ని పిలుస్తున్నావ్‌గానీ అసలు నా మ్యారేజ్‌డే ఎప్పుడో కూడా తెలీకుండానే ఆ రోజు గడిచిపోతుంది తెలుసా.''




''అర్థమయ్యిందయ్యా మోహనా నీ బాధ అర్థమయింది. సరే మరి నీ జీవితం మరోలా ఉండాలని కోరుకుంటున్నావా? కోరుకుంటే అందుకేమయినా ఆలోచించావా మరి?''

''ఇంకా ఇప్పుడేం ఆలోచించేది. ఇద్దరికీ ఉద్యోగాలు చేయక తప్పని స్థితి. మా ఇద్దరికీ మమ్మల్ని కన్నవాళ్లు బాధ్యతల బండరాళ్లు మా నెత్తిన పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు కదా'' అసహనంగా అన్నాడు.

''ఇద్దరికీ అటు కుటుంబ సంబంధమైన, ఇటు ఉద్యోగ సంబంధమైన బాధ్యతలు నెత్తిమీద ఉన్నందున మీ వైవాహికజీవితంలో ఓ మధురస్పందన కరువయిందంటావ్?''

''అంటావా ఏమిటి ...ఖచ్చితంగా అంతే!''

''అయితే దానికో పరిష్కారముందోయ్'' టీపాయ్ మీదున్న ఫ్లవర్‌వాజ్‌లోని గులాబీలను సరిగ్గా అమరుస్తూ అన్నాడు కృష్ణ.

''ఏమిటది?''

''మీ ఇద్దరూ ఓ పదిరోజులపాటు సెలవు పెట్టండి.''

''సెలవుపెట్టి ఇక్కడకొచ్చేయమంటావా?''

''వద్దు. మీరు వెళ్లాల్సిన ప్రదేశం వేరే వుంది.''

''ఎక్కడ ఉందది?''

''అది ఓ సుందర స్వప్నలోకం. పేరు ప్రేమిక. కొందరు ప్రేమ బృందావనమనీ, మరికొందరు లవర్స్ పేరడైజ్ అని కూడా అంటుంటారు.''

''అక్కడకుపోయి తపస్సు చేసుకోమంటావా?'' వ్యంగ్యంగా అన్నాడు మోహన్.

''దాన్ని గురించి పూర్తిగా చెబుతాను. చెప్పిందంతా విని ఏం చేస్తావో నీ ఇష్టం.''

''సరే చెప్పు'' ఈజీ ఛైర్లో వెనక్కి వాలాడు మోహన్.

★★★

''ప్రేమ బృందావనం పేరుకు తగ్గది. సహజ సుందరమైన దీవి. ఒకప్పుడది నిర్జనమైనదిగా ఉండేది. నేడది నిజంగా స్వర్గమే. దాన్ని అలా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రేమ చైతన్య. ఈనాటి నాగరిక ప్రపంచంలో యంత్రాలమధ్య యంత్రాల్లా బ్రతికేవారికి, ఇంకా అనేక కారణాలవల్ల జీవితంలో ఒక్క సెకండును కూడా తమకోసం వినియోగించుకునే అవకాశం దొరకని వారికి ముఖ్యంగా మనలాంటి మహానగరవాసులను ఉద్దేశించి ఆ ప్రేమ బృందావనాన్ని తీర్చిదిద్దిన ప్రేమ చైతన్య నిజంగా అభినందనీయుడు.''

''ఆ దీవిని ఓ ప్రేమ లోకంగా మలిచేశాడా అతను?'' మోహన్ అసహనంగా అడిగేశాడు.

''మధ్యలో ఏమీ అడగక. నేను చెప్పేది శ్రద్ధగా విను'' పాఠం మధ్యలో లేచి నిలబడ్డ విద్యార్థిని మందలించిన గురువులా చూశాడు కృష్ణ.

''ఆ దీవి లోనికి ప్రవేశించాలంటే కనీసం మూడు నెలలపాటు నిరీక్షించాల్సిందే. అంటే ముందుగానే రిజర్వేషన్ చేయించుకోవాలి. ఆ దీవిలోనికి అందరూ ప్రవేశించడానికి అర్హులుకారు. చంటిపిల్లలనుకానీ పెద్దపిల్లలనుగానీ అనుమతించరు. స్త్రీకి పద్దెనిమిది పురుషుడికి ఇరవై ఒక్క సంవత్సరాలు నిండి ఉండాలి. అలాగే స్త్రీకి ఏభయి, పురుషునికి అరవై దాటి వుండరాదు. ఎవరయినా పెళ్లయిన దంపతులు మాత్రమే ప్రవేశార్హులు.''

''పెళ్లయిన దంపతులే అని అంటున్నావు. ఎవర్నో సెటప్ చేసుకుని తీసుకుని వెళితే రానివ్వరా?'' కొంటెగా నవ్వుతూ అన్నాడు మోహన్.

'''నీ పోలీసు బుద్ధి పక్కనపెట్టు. అలా వెళ్లకూడదు. వెళ్లినవాళ్ల గుట్టు రట్టయితే ఎంతమాత్రం వారిని అనుమతించరు. ఒకవేళ నిజంగా ప్రేమికులే కాక కాబోయే దంపతులు కూడా అయివుంటే వారికి కొద్దిరోజుల్లోనే వివాహం జరుగుతుంది కనుక తనకేమీ అభ్యంతరంలేదని ఆ ప్రేమికుల తల్లిదండ్రులు వచ్చి లిఖితపూర్వకంగా హామీ ఇస్తే వారు ప్రవేశానికి అర్హులు అవుతారు. కానీ ఇలా జరగడం చాలా అరుదు. ఇక ఆ దీవిలో ప్రవేశించడానికి అన్నివిధాలా అర్హులయితే అర్హులైన ఒక జంటకు రెండువేల రూపాయల రుసుము వసూలు చేస్తారు. ఇక ఆ దీవిని చేరుకోవాలంటే ముందుగా హంసల సరస్సుపై నావ ప్రయాణం చేయాలి. దాన్ని మీరే నడుపుకునిపోవాలి. ఇక్కడ ఓ విషయం పట్టించుకోవాలి మోహన్. మనం మనల్ని ప్రతీక్షణం వెన్నాడే యంత్రాలు, యాంత్రిక జీవనం, కాలుష్యం, శబ్దం, బాధ్యతలు అన్నిటినీ వదిలి అవి లేని ఒక కొత్తప్రదేశానికి వెళ్తున్నామని గుర్తుంచుకోవాలి. కనుక మీ వెంట తీసుకువచ్చేందుకు ఓ రెండు దుప్పట్లు రెండు తలగడలు తప్ప వేరే దేనినీ అనుమతించరు. అంటే యాంత్రిక జీవనానికి చిహ్నాలయిన వాటినిగానీ, సాధనాలనుగానీ అనుమతించరన్నమాట. ఆ దీవిలో ప్రవేశించాక మీకు మిగతా నాగరిక ప్రపంచంతో సంబంధాలుగానీ, కమ్యూనికేషన్స్‌గానీ పూర్తిగా తెగిపోయినట్టే. కనుక ఇది తెల్సుకుని ముందే పర్యవసానాలు నిర్ణయించుకుని మరీ ప్రవేశించాలి!''

''అదేమిటి?'' ఆశ్చర్యంగా చూశాడు మోహన్.

''మరేం లేదు. మీరు ఆ దీవిలో గడిపే అన్నిరోజుల్లోనూ అక్కడి అంటే ఆ ప్రకృతి సృష్టించిన ప్రాణులుగానే మసలాలి తప్ప మళ్లీ మన నగర వాతావరణాన్ని, టెక్నాలజీని గుర్తుచేసే ఫోన్, సెల్, టీవీ,

## A జోక్స్

**నోట్లో వేలు**

తమ ఇంట్లో వారం రోజులు వుందామని వచ్చివున్న చిన్ననాటి స్నేహితురాలు లీలను చూస్తూ రెండో రోజున ''నీ చేతి వేలుకి ఆ కట్టేంటి?'' అడిగింది అనూరాధ.

''మీ ఆయన బంగారం! నోట్లో వేలు పెట్టినా కొరకడన్నావుగా మరి'' నీళ్లు నములుతూ చెప్పింది లీల.

–తమ్మిశెట్టి భుజంగరావు(వీరవాసరం)

★★★

**శోభనం**

''ఎలా జరిగింది శోభనం?'' ఆసక్తిగా అడిగాడో పెద్దమనిషి.

''మా ఆవిడకి ఎందుకో కోపం వచ్చి రాత్రి అలిగి నేలమీద చాపేసుకుని పడుకుంది. ఇక చేసేదేం వుంది, నేనే శోభనం చేసుకుని పడుకున్నాను'' విచారంగా చెప్పాడా కొత్త పెళ్లికొడుకు.

–టి.హిరణ్య (విశాఖ)

**కురులువిప్పి జలపాతం క్రింద నిలబడిం దామె. ఒళ్లంతా తడిపేసి మేని ఒంపుసొం పుల వయ్యారం బహిర్గతం చేయిస్తోందా జలధార! తిని తీరికగా కూర్చుని వుంటే ఏమో.. కానీ ప్రతీక్షణపు శరీర వ్యాయామానికి కాబోలు ఏ దేవశిల్పి వచ్చి చెక్కినట్లుగానో ఉందా తనువు తీరు.**

రేడియో, టేప్‌రికార్డర్‌లాంటివే కాదు చివరకు డైరీలు, కెమెరాలు కూడా అనుమతించరు.''

''ఎందుకనీ?''

''అక్కడి అందాల్నీ, ఆనందాల్నీ మీ మీ హృదయాల్లో నిక్షిప్తం చేసుకోవాలి తప్ప పుస్తకాల్లోగానీ, కెమెరాల్లోగానీ కాదు కనుక.''

''అది సరే. మనం ఎవరికయినా అర్జంట్‌గా కమ్యూనికేట్ చేయాలన్న లేదా మనకే తెలియపర్చాల్సి ఉంటే ఎలా?''

''అవన్నీ దీవి ఇవతలగల కార్యాలయంలో మాత్రమే ఉంటాయి. నీవు వెళ్లి ఆ పన్లేవో చూసుకుని మరలా దీవిలోనికి రావచ్చు. మరో విషయం నీవు దీవిలో వున్న విషయం గోప్యంగా ఉంచమంటే ఉంచుతారు. లేదా కమ్యూనికేట్ చేయమంటే చేస్తారు. ఇవన్నీ ఆ దీవి చేరగానే మీకు అక్కడున్న ప్రధాన పర్ణశాలలోని సేవకులు, సేవికలు వివరిస్తారు. ఆ దీవిలో చూడదగ్గ ప్రాంతాలు, ప్రదేశాలు, తైలవర్ణ చిత్రాలు, శిల్పాలు చాలా ఉంటాయి. వాటిని చూసి ఆనందించాలేతప్ప వాటిని వర్ణించ తరంగాదు. మరో విషయం ఆ దీవిలో ఏ ప్రయాణ సాధనమూ వుండదు. ఎంత దూరమైనా కాలినడకనే పోవాలి. అక్కడ స్మోకింగ్, మత్తు పదార్థాలు సేవించడం, జూదం వంటివి నిషిద్ధం. కేకలుగానీ, అరుపులుగానీ కూడదు. అంతెందుకు అక్కడ బస చేసేందుకు పక్కా గదులుగానీ పక్కా భవనంగానీ ఉండవు.''

''మరెలా?''

''మీ పేరున ఒక నికుంజం కేటాయించబడుతుంది. సన్నజాజిలాంటి మృదువైన లతలతో అతి నైపుణ్యంగా సౌకర్యవంతంగా ఆ నికుంజం నిర్మించబడి వుంటుంది. దానిలోపల మెత్తని పచ్చిక ఆపై తూలికాతల్పం వుంటుంది. నికుంజానికి కాస్త దూరంలో టాయ్‌లెట్ మాత్రం ఉంటుంది. అంతే!''

''కరెంట్ ఉంటుందా?''

''మన ఏసి కరెంట్ దీపాలుండవు. సోలార్ విద్యుత్‌ను తీసుకుని అక్కడి విద్యుత్ దీపాలు రాత్రివేళ నిండు చందమామల్లా వెలుగుతూ వెన్నెల కాంతుల్నిస్తాయి. పగటి పూట ఆ దీపాలెక్కడున్నాయో కనిపెట్టలేం. అవి అక్కడి వృక్ష సమూహాల్లో కల్సిపోయి ఉంటాయి. ఇక ఆ నికుంజాలు ఒకదానికొకటి కనబడకుండా కాస్త దూరంలో వుంటాయి. ఒకరి ఏకాంతానికి, ప్రశాంతతకీ మరొకరివల్ల భంగం కలగకుండా ఉండేందుకన్నమాట!

ఇక అక్కడి సెలయేళ్లలో చటుక్కున మెరిసే మీన రాశుల్ని చూసి తీరాలి. జలపాతాల కింద కేరింతలు కొడుతూ ఆహ్లాదకరంగా స్నానంచేసి తీరాలి. నానావిధ ఫల పుష్ప తరు వైవిధ్యాన్ని చూసి ఆనందించాలి. అక్కడి కోయిలలు కలకూజితాల్నీ, నయనమోహనకరంగా అగుపించే పక్షుల జాతుల్ని వాటి సోయగాల్నీ, రవాల్ని ఆస్వాదింది తీరాల్సిందే. మయూరకేళీ విలాసాలు, లేళ్లు, కుందేళ్లు వగైరాలు కుప్పిగంతుల్ని చూసి వినోదించాల్సిందే. మరో విషయం కేవలం మురళీ, వీణలు తప్ప మరే ఇతర వాద్య పరికరాల్ని మీ వెంట అనుమతించరు. ఇక అక్కడి కార్యక్రమాలు.

మంగళవాయిద్యాలు సుప్రభాతంతో ఉదయం మేల్కొలుపుతూ ఉంటుంది. ఉదయం తొమ్మిది లోపల అల్పాహారం, పదకొండు నుంచి రెండులోపు సాత్వికాహారం. రాత్రి పదకొండులోపు మృదు ఆహారం...పాలు, పళ్లు, పళ్లరసాలు వగైరా ఇవ్వబడతాయి. మాంసాహారం నిషిద్ధం. భోజనాల దగ్గర, సెలయేళ్ల దగ్గర లేదా సమావేశ తరువేదికల దగ్గర తప్ప మరెక్కడా అక్కడి జంటలు కలుసుకునే వీలుండదు. అదీ సంగతి. మీ చుట్టూ ఎప్పుడూ ఆవరించుకుని ఉండే యాంత్రికతనీ, కృత్రిమతనీ, బాధ్యతల సంకెళ్లని వదల్చుకుని అక్కడకు వెళ్లి అక్కడి నియమాలు పాటిస్తూ అక్కడి మాధుర్యాన్ని గడపగలిగేవారికి ఆకాశమే హద్దు! వారంరోజులపాటు అక్కడ మీరు పొందే ఆ అనుభవాలు ఎప్పటికీ మనసు పొరల్లో నిక్షిప్తమై ఉండిపోతాయన్నది నిజం. ఇక మీదే ఆలస్యం!'' ముగించాడు కృష్ణ.

★★★

''అలల వూపున తీయని తలపులు చెలరేగే ఈ కలకలలో'' సాయం సమయాన విస్మయంగా చూస్తూ తన్మయంగా ఉండిపోయింది సరోజ.

ఎప్పుడూ క్రిమినల్స్, కోర్టులూ అంటూ కరకు మాటలు తప్ప ఇంత సరసలాలిత్యంగా అలనాటి పాటను పాడుతున్న భర్తను చూస్తూ తన భర్తేనా అన్న ప్రశ్నార్థకపు చూపులతో చేష్టలు దక్కినదయింది సరోజ. కొద్ది క్షణాలకు తేరుకుని చుట్టూ చూసింది. తమకు కాస్త దూరంలో రెండు మూడు జంటలు నావలో విహరిస్తున్నాయి. సింధూరపువ్వు రంగులో వున్న నావలు ప్రేమ బృందావనంలోగల ఓ చిన్న సరస్సులో ఎర్ర కలువల్లా మెరిసిపోతున్నాయి.

సరోజ తనకిష్టమైన నెమలి పింఛపురంగుచీర అదే రంగు రవిక ధరించింది. సిగలో సన్నజాజుల దండను తురిమింది. ఆ పూల వాసన మేనుకు అద్దుకున్న చందనపు సుగంధంతో కలిపి కొత్త ఆశలకు, కోటికోర్కెలకు గవాక్షాలు తెరుస్తుంటే మత్తుగా చూశాడు మోహన్.

''ఏమిటలా చూస్తున్నారు?''

''నీవు నా సరోజవేనా అని?''

సిగ్గుపడిపోయింది సరోజ. మరోలా చెప్పేందుకుగానీ ఇంకేమయినా అనేందుకుగానీ అక్కడి పరిసరాలు, ఏకాంతత అవకాశమివ్వలేదు.


''మీరు మా వారేనా అని నాకూ అన్పిస్తోంది.''

మోహన్ నవ్వాడు. సరోజ శృతి కలిపింది.

రాయంచలా తేలిపోతూ సాగుతోంది నావ.

అసలు ఇలాంటి ప్రేమికుల పాలిట స్వర్గం ఒకటి వుందనీ ఇంతవరకూ తెలియకపోవడం తమ దురదృష్టం. కృష్ణను తలచుకుని మనసులోనే అభినందించాడు మోహన్. ప్రతీక్షణం పరవశింపజేస్తూ తనను మరో స్వర్గంలో విహరింపజేస్తున్న భర్తను మనసారా అభినందించింది సరోజ. ఎప్పుడూ తమ చుట్టూ ఏదో గందరగోళం, హడావుడి, మొక్కుబడిల మధ్య ఎలా గడిచిందో తమ దాంపత్య జీవితం. తమకు తెలియకుండానే గడిచిపోయింది. తమకిద్దరు పిల్లలు. ఆపై వారి బాధ్యతలు. అదంతా గుర్తుకువచ్చి చిన్నగా నవ్వుకుంది సరోజ.

నావ ఒడ్డుకు చేరింది. క్రమంగా సూర్యబింబం ముద్దమందారం కాసా



## రెణ్ణెల్ల హనీమూన్!

ఇటీవలే దంపతులుగా మారిన సినీ తారలు కాజోల్-అజయ్‌దేవ్‌గన్‌లు తమ హనీమూన్‌ని దాదాపు రెండు నెలలపాటు విదేశాల్లో జరుపుకోవడానికి పయనమై వెళ్లిపోయారు. కాజోల్ తరపున 50 మంది అజయ్ తరపున 50 మంది అతి ముఖ్యమైన అతిథులు మినహా ఎక్కువ మంది లేకుండా అతి నిరాడంబరంగా జరిగిన ఈ పెళ్లి ఎంతో కాలంగా వార్తల్లో నానుతూనే వుంది. మొత్తానికి ఇద్దరూ తమ ప్రేమాయణానికి తెర దించుతూ పెళ్లి చేస్కోవడం సంతోషించదగ్గ సంగతే!

ఇకపోతే-పెళ్లి తరువాత కాజోల్ సినిమాల్లో కంటిన్యూ అవుతుందని అజయ్ అంటున్నాడు. సినిమాల్లో నటించాలా మానేయాలా అనే నిర్ణయం కాజోల్ స్వయంగా తీసుకుంటుంది తప్పితే ఇందులో నా ప్రమేయం ఏమీ వుండదు. అదంతా ఆమె ఇష్టం అంటూ స్వేచ్ఛ ఇచ్చేశాడు అజయ్. మరి కాజోల్ ఏం చేస్తుందో?

-జె.ఎం.

గింది. అప్పటికే బృందావనంలో కొలువు తీరి ఉన్నాయి వెండి వెలుగుల చందమామలు. నికుంజం చేతులు సాచి స్వాగతిస్తున్నట్లుగా అగుపడింది.

''సరోజా! ఇక్కడి పరిసరాలు అన్నీ నీకు నచ్చాయా?''

''ఊ...'' మత్తుగా అంది. అంతలోనే అదురుపాటుగా అంది ''ఏయ్... ఏమిటి చేస్తున్నారు?''

''నిన్ను దేవతావస్త్రాల్లో చూడాలని.''

''అంటే?''

''అంటే ఇదీ....''

''ష్! ఎవరైనా చూస్తారు. అయినా మరీ కొంటె కుర్రాడయిపోతున్నారేమిటి ఇక్కడ?''

''అదేనోయ్...ఈ స్థల మహాత్మ్యం.''

''అబ్బబ్బ ఉండండి. ఈ ఒక్కటీ ఉండనివ్వండి.''

''నో...కంప్లీట్‌గా'' నికుంజం సిగ్గుతో ముడుచుకుపోయింది.

★★★

''అబ్బ.. ఎంత అందంగా ఉన్నాయండీ ఈ శిల్పాలు?''

''రతీ మన్మథులు, ఊర్వశీ పురూరవులు, రాధాకృష్ణులు...ఇంకా ఎందరో ప్రణయప్రబంధాల నాయికా నాయకులు. నరనారీ సంబంధాన్ని ఈ ప్రకృతిలో తమ పాత్రను, సృష్టికిగల నాందినీ గుర్తుచేసే అపూర్వ భంగిమలు ఎంత రమణీయంగా, మనోహరంగా ఉన్నాయో చూడు. అరె... కొత్త పెళ్లికూతుర్లా ఆ సిగ్గెందుకు...ఊ చూడమంటే...''

''ఊహూ... ముందు అటు చూడండి.''

చప్పున అటు చూశాడు. కోర్కెలను ఉద్దీపింపజేసే వాత్సాయనుడికే మతిపోగొట్టే ఓ శిల్ప భంగిమను అనుకరిస్తూ ఉంది ఓ జంట. ఆ జంట పరిసరాలే మర్చిపోయి ఉంది. నెమ్మదిగా మరోవైపు కదిలిపోయాడు మోహన్.

''ఆ భంగిమ నీకు నచ్చిందా?''

''...''

''చెప్పు సరూ!''

తల వూపింది మెల్లగా.

''మరి ఆ భంగిమలోనికి మనమూ వెళ్లిపోతే?''

''ఈ శిల్పాలన్నీ భయపడి పారిపోవూ?'' నవ్వుతూ అంది.

మోహన్ గలగలా నవ్వేశాడు.


''రండి. అలా ముందుకు వెళ్లి చూద్దాం'' కదిలింది సరోజ. అనుసరించాడు మోహన్.

సన్నగా జలపాతపు హోరు వినవచ్చిన తావునకు చేరుకున్నారిద్దరూ.

స్ఫటికంలాంటి ఆ నీటిని చూడగానే స్నానం చేయాలన్న కోర్కెతో అటు కదిలింది సరోజ. నీరెండ కాంతిలో చందనపు రంగు చీరలో పసిడిబొమ్మలా మెరుస్తున్న ఆమెను చూసి తన్మయుడైపోయాడు మోహన్.

కురులువిప్పి జలపాతం క్రింద నిలబడిందామె. ఒళ్లంతా తడిపేసి మేని ఒంపుసొంపుల వయ్యారం బహిర్గతం చేయిస్తోందా జలధార! తిని తీరికగా కూర్చుని వుంటే ఏమో.. కానీ ప్రతీక్షణపు శరీర వ్యాయామానికి కాబోలు ఏ దేవశిల్పి వచ్చి చెక్కినట్లు గానే ఉందా తనువు తీరు. ఆగలేని మోహన్ పరుగున వెళ్లి చప్పున వాటేసుకున్నాడు. అతనిదసలే కఠోర శిక్షణతో రాటుదేలిన బాహుబలం. ఆ బాహుబలంలో గువ్వలా ఒదిగిపోయి ఆ బలానికి వెన్నలా కరిగిపోయింది. గిరుల వెనక్కి పోయిన సూరీడు అక్కడేం జరిగిందీ చూడలేదు. చూసినది అక్కడి నగ్న ప్రకృతి మాత్రమే!

ఏడు రాత్రులు ఏడు కొత్త మధురానుభూతుల్ని ఇచ్చినప్పటికీ తనివి తీరకపో




యినా తనువులు బడలినందున వెనక్కి తిరగక తప్పలేదు.

గుండె నిండుగా అనుభవాన్ని మూటగట్టుకుని వీడ్కోలు తీసుకున్నారు.

ప్రధాన పర్ణశాల వద్ద ఒక సందర్శకుల రిజిస్టరు వుంది. అందులో అక్కడ తమ అనుభవాలపై ఒకటి రెండు మాటలు వ్రాయమన్నారు.

'ఇలవెలసిన స్వర్గం' వ్రాశాడు మోహన్. 'ప్రణయజీవుల కలల లోకం' వ్రాసింది సరోజ.

ఇక ఇక్కడి మీ అనుభవాల్లో, అనుభూతుల్లో చెరిసగం పంచుకున్న మీరు మీ వ్యక్తిగత అభిప్రాయం, అనుభూతి లేదా వ్యాఖ్యలు మాత్రం వ్రాయండని సంతకాలు, పేర్లు మాత్రం వద్దని చెప్పి పెన్నూ కాగితాన్ని ఇచ్చారు అక్కడి సేవికా సేవకులు దంపతులకు.

ఇద్దరూ ముసిముసిగా నవ్వుకుంటూ వ్రాసి ఇచ్చారు. వాటినందుకుని మడిచి ఒకే కవర్లో పెట్టి అక్కడి ఓ చిలకకి ఇచ్చారు. చిలక దాన్ని ముక్కున కర్చుకుని ఓ అరలో కొన్ని కవర్ల మధ్య జాగ్రత్తగా పెట్టేసింది.

''ఏమిటీ అలా పెట్టేస్తోంది?'' అడిగాడు మోహన్.

''మీ అనుభవాల సారాంశం అత్యంత రహస్యం. మీరు మళ్లీ వస్తే ఈ చిలక తీసి ఇస్తే చదువుకోండి. అంతవరకూ ఆ అనుభవ మాధుర్యాన్ని గుండెల్లో దాచుకోండి. బై...'' చెప్పింది అక్కడి సేవిక.

తిరుగు పయనంలో అడిగాడు మోహన్ ''ఏం రాశావు?''

''మీరేం రాశారు?'' బదులుగా అడిగింది సరోజ.

''రహస్యం'' నవ్వుతూ అన్నాడు.

''నాదీ అత్యంత రహస్యం'' జత కలిపింది.

''పోనీ.. అలాగే ఉండనియ్యి... మనం మళ్లీ వచ్చేదాకా!''

★★★

''ఏమిట్రా ఎవరో స్నేహితులింటికని వెళ్లి ఏకంగా వారం రోజులుండిపోతారా?'' ముసలాయన గుమ్మంలోనే అడిగాడు.

''ఓ కార్డు ముక్కయినా రాయడానికి తీరిక లేదంటే అమ్మాయ్'' సరోజ తల్లి కూతురుపై బెంగ పెట్టుకున్నదానిలా అడిగేసింది.

అంతే! అందమైన కల చెదిరిపోయినట్టనిపించింది ఇద్దరికీ.

''డాడీ! రిజల్ట్స్ వచ్చాయ్. ఎమ్‌సెట్‌లో ర్యాంకొచ్చింది. కృష్ణ అంకుల్‌కు చెప్పాను మీకు చెప్పమని. చెప్పారా?'' కొడుకు అడుగుతుంటే మోహన్ ముఖం ఇంత చేసుకుని కొడుకు వంక చూస్తూ ఉండిపోయాడు.

''అదలా ఉంచరా. ఈ సంగతి తెలుసా? నీ కూతురుకు వేవిళ్లట. నిన్ననే లెటర్ వచ్చింది. నీవు త్వరలో తాతవు కాబోతున్నావురా అబ్బాయ్'' సంతోషంగా చెప్తోంది అమ్మ. చేష్టలు దక్కినవాడిలా ఉండిపోయాడు మోహన్.

ఈ జగాన్నీ, కాలాన్నీ మరచిపోయి ఆ స్వర్గ సీమలో చవి చూసిన మధుర రసానుభూతులు విడువకపోయినా మళ్లీ ఈ వాస్తవాలు, బాధ్యతలు, యాంత్రిక జీవన సరళి!

''ఏమిట్రా అలా ఉండిపోయావ్?''

కాస్సేపటికి ఈ లోకానికొచ్చి పడ్డాడు మోహన్.

నలభయ్యేడేళ్ల తనని పాతికేళ్లవాడిగా మార్చేసిన ఆ బృందావనానికి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాడు.

★